క్లుప్తంగా

గవర్నర్ చేతులమీదుగా పురస్కారం



నాదెండ్ల: మేజర్ పంచాయతీ గణపవరం రామ్‌నగర్‌లో నివాసం ఉండే రాజుపాలెం ఆది విష్ణు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతులు మీదుగా ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా ప్రసంసా పత్రాన్ని బుధవారం రాత్రి అందుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి సచివాలయం ఎన్నికల ప్రధాన కార్యాలయంలో ఈ ప్రశంసా పత్రాన్ని బుధవారం అందుకున్నారు. అదే కార్యాలయంలో పర్సనల్ అసిస్టెంట్ టూ అడిషనల్ చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్‌గా ఉత్తమ సేవలందించినందుకు ఆది విష్ణుకు ఈ అవార్డు దక్కింది.

అభివృద్ధికి కేంద్రం అత్యంత ప్రాధాన్యం

విలేకర్లతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకారం కోసం గురువారం నరసరావుపేటకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. జీ–20 సమావేశం విశాఖపట్టణంలో జరగనుందన్నారు. ఇక్కడ గతంలో అనేక సమావేశాలు జరగటం మూలంగా అభివృద్ధి ప్రాజెక్ట్‌లను విశాఖపట్టణానికి ఇచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నలమోతు వెంకటరావు, నూతన జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా మహాశాస్త్ర కల్యాణం

నరసరావుపేట ఈస్ట్: సత్తెనపల్లిరోడ్డులో వేంచేసియున్న అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం ఆలయ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహాశాస్త్ర కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూర్ణ, పుష్కల సమేత మహాశాస్త్ర ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచి కళ్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్తూరి వెంకట శివవేణుగోపాల్, కార్యదర్శి చేబ్రోలు ఫణికుమార్, కోశాధికారి మైలవరపు ధనుంజయరావు, గంధం వెంకటసూర్యనారాయణ, చేగు వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఘనంగా వసంత పంచమి

నరసరావుపేట ఈస్ట్: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శృంగేరి శంకరమఠంలోని శారదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పెన్నులతో అలంకరించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితులతో అక్షరాభ్యాసం చేయించారు. మఠం మేనేజర్ కేవీకే నాగరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో 50మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల అధ్యక్షుడు మిరియాల నాగప్రసాదరావు, చేగు వెంకటేశ్వరరావు, రత్నాకరం రాము, జొన్నాభట్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో 190మందికి పరీక్షలు

నరసరావుపేట: రిపబ్లిక్‌డే పురస్కరించుకొని కొండవీడు ఈఎన్‌టీ హాస్పిటల్‌లో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరంలో 190మందికి వైద్యపరీక్షలు నిర్వహించి రూ.1.20లక్షల విలువైన మందులను ఉచితంగా అందజేసినట్లు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా 17 వినికిడి మెషీన్లను 30శాతం రాయితీపై ఇచ్చామని, మరో 30మందికి ఆపరేషన్లు అవసరంగా గుర్తించి ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చామన్నారు. డాక్టర్ రామమోహన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణంనాయుడు ఆడియాలజిస్టు రవికుమార్, మేనేజర్ మహేష్‌లు రోగులకు తనతో పాటు సేవలు అందజేశారన్నారు.

అమరవీరుని సతీమణికి సన్మానం

రొంపిచర్ల: విధి నిర్వహణలో అమరుడైన సైనికుడి భార్యను రిపబ్లిక్‌డే సందర్భంగా గురువారం సత్కరించారు. మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సైనికుడు పోలు రమాకాంతరెడ్డి విధి నిర్వహణలో అమరులయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రమాకాంతరెడ్డి భార్య పోలు సావిత్రిరెడ్డిని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. తహసీల్దార్ అంకారావు, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో సుబ్బారెడ్డి, మాదిరాజు చంద్రశేఖర్‌రావు పలువురు వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు



నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంపైన జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



వినుకొండలో జాతీయపతకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



నూజెండ్ల ఎంపీడీఓ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- పలు చోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాలు

నరసరావుపేట: ఎందరో ధన్యజీవుల త్యాగ ఫలితమే ఈనాటి దేశ రిపబ్లిక్ దినోత్సవానికి కారణమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలుచోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంకు ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద, గడియారం స్తంభం సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, సత్తెనపల్లి బస్టాండ్‌సెంటర్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంపైన, ఆర్టీసీ బస్టాండ్, లింగంగుంట్ల కాలనీలోని 200పడకల ప్రభుత్వ వైద్యశాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి విశేష ప్రాధాన్యతనిస్తు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, జిల్లా ప్రభుత్వ వైద్యశాలల పర్యవేక్షక అధికారి డాక్టర్ బీవీ రంగారావు, ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి, డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం గణతంత్ర ఉత్సవాలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంకారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మ్యాథ్యుబాబు, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ స్వాతి, జెడ్పీ పాఠశాలల్లో హెచ్‌ఎం షేక్ మొహిద్దిన్ సాహెబ్, వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బి. రవినాయక్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ, గడ్డం వెంకట్రావు పాల్గొని సందేశాన్ని అందించారు. ఎంఈఓ కేపీ బాబురెడ్డి, ఈవోపీఆర్డీ విజయరాము, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో..

చిలకలూరిపేట: రాజ్యాంగ పరిరక్షణ అందరిబాధ్యత అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య పోరాట యోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే ఇది అనేలా తమ ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల అధ్యక్షుడు విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగామున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు జాతీయ పతాకం ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ జి.సుజాత, అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ జి.రాజేశ్వరరావు, రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో సీఐ వై.అచ్చయ్య జాతీయ పతాకాలు ఎగురవేశారు. మండలంలోని మద్దిరాల గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎన్.నరసింహరావు, డీఆర్ఎన్ ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత జాతీయ పతాకాలు ఎగురవేశారు. ఏఎంజీ విద్యాసంస్థల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, ఆర్‌జేపీల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: భారతదేశ ఆర్థిక ప్రగతి సాధించటానికి రాజ్యాంగం ఎంతో కీలకమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పేరుమీనా సీతారామయ్య, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ జాన్‌సైదులు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సాంబశివరావు, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేముల వెంకట భాస్కర్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ గాంధీ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ గల్లా రవికృష్ణలు తివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ముఖ్యఅతిథిగా ఎంపీపీ బి. రాములు, ఇన్‌చార్జి ఎంపీడీఓ టి.పార్వతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్, బండ్లమోటు స్టేషన్ వద్ద ఎస్ఐ జె.బలరాంరెడ్డి తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.

నూజెండ్లలో...

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలతో పాటు పలు పార్టీల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమాల్లో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులు రామయ్య, ఎంపీడీఓ ఎస్‌కే జిలానీబాషా, తహసీల్దార్ మధుబాబు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నరసరావుపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా మనందరం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో గురువారం నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొల్లా జాతీయ జెండా వందనం చేసి జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత గల ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలను నేరుగా అందిస్తూ, గ్రామ స్వరాజ్య స్థాపనకు తనదైన శైలిలో కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి ఎ.తౌషిద్ హుస్సేన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆరె సామ్రాజ్యం, కోశాధికారి రమణరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. పట్టణంలోని గీతమ్స్ హైస్కూల్లో కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి జాతీయ జెండా వందనం చేశారు. గీతాంజలి స్కూల్, గీతాంజలి రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పాఠశాల డైరెక్టర్ ఎండ్లూరి శేషగిరిరావు జాతీయజెండా ఎగురవేశారు. అలాగే మండలంలోని పెదకంచర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం గౌస్ ఫరుద్దీన్, సర్పంచి అమృతపూడి రత్నబాబు, ఎంపీటీసీ సుశీలమ్మ, గ్రామపెద్దలు పాల్గొని గత ఏడాది 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన వేడుకల్లో యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, వైస్ చైర్మన్ కొమిరిశెట్టి రామారావు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కుమ్మరిబజారులో గల మర్కజ్ మసీద్ ఆవరణలో ముస్లిం పెద్దలు, మజిలీస్ – ఉల్ – ఉలామా, మర్కస్ మసీద్ కమిటీ, ఐదు మండలాల ఇమామ్‌లు, ముస్లింలు పాల్గొని జాతీయజెండా ఎగురవేశారు. పట్టణ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో, వాసవిక్లబ్, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని మహాత్మాజ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



వినుకొండ కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి ఎ.తౌషిద్ హుస్సేన్

ఈపూరులో...

ఈపూరు: 74వ గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయజ్యోతికుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఉషాకిరణ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట్రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గోవిందరాజులు, ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

నరసరావుపేట రూరల్‌లో...

నరసరావుపేట రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపీడీఓ పి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, పీఆర్ డీఈ హరనాథ్, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వైసీ సుబ్బరాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఈలు, ఈఈ, డీఏవో, సిబ్బంది పాల్గొన్నారు. యల్లమంద జెడ్పీ హైస్కూల్‌లో రోటరీ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డిని ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం వై.హనుమంతురావు పాల్గొన్నారు.

నాదెండ్లలో..

నాదెండ్ల: భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగం అందించిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ, పీఎంసీ చైర్మన్ సూరా శంకరరెడ్డి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జాకీర్‌హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏవీ రమణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎ.భాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంఈఓ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు. రాజీవ్‌గాంధీకాలనీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఎ.గురులింగం అధ్యక్షతన రిపబ్లిక్‌డే వేడుకలు జరిగాయి. సాతులూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణపవరం చుండి రంగనాయకులు విద్యా సంస్థల్లో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు చుండి విజయ సారధి, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య పాల్గొన్నారు.



చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి, సెల్యూట్ చేస్తున్న నాయకులు



శావల్యాపురంలో పతాకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



జాతీయనాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు

యడ్లపాడులో...


యడ్లపాడు: యడ్లపాడు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పైడి రాంబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వై.హనుమారెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ గోపీనాయక్, జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్‌ఎం సుభాని, ఎంఆర్సీలో ఎంఈఓ ఎ.శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మువ్వెన్నెల పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

విద్యాసంస్థలలో..


నరసరావుపేట ఈస్ట్: 74వ గణతంత్ర వేడుకలను గురువారం పట్టణంలోని విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్‌టీయూ–ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావు, కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, తిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో వాసవి క్లబ్ ప్లాటినం అధ్యక్షుడు తాడువాయి శ్రీనివాసరావు, ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్‌వీ నాగిరెడ్డి, బి.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కోర్టుల ప్రాంగణంలో...


నరసరావుపేట: కోర్టు ప్రాంగణంలో 74వ గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. 13వ అదనపు జిల్లా కోర్టు వద్ద జిల్లా న్యాయమూర్తి ఓవీ నాగేశ్వరరావు జాతీయపతాకాన్ని ఎగురవేయగా, మొదటి అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు న్యాయమూర్తి టి.ప్రవల్లిక ఎగురవేశారు. అలాగే బార్ అసోసియేషన్ ముందు అధ్యక్షుడు కాకుమాను బాలా హనుమంతారెడ్డి పతాకాన్ని ఎగుర వేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాకుమాను సూర్యనారాయణరెడ్డి కళావేదికపై నటరాజ కూచిపూడి నృత్యాలయంకు చెందిన బాలికలు ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. వారికి న్యాయమూర్తులు జ్ఞాపికలను అందజేశారు. న్యాయమూర్తులు మధుస్వామి, జె.అంజయ్య, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బ్రహ్మనందం, కార్యదర్శి సుబ్బారావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్లీడరు గుమస్తాలు పాల్గొన్నారు.



గణపవరం జెడ్పీలో జాతీయ పతాక ఆవిష్కరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరావు



బొల్లాపల్లిలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్న ఎంపీపీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ



నరసరావుపేట కోర్టు ప్రాంగణంలో నృత్య ప్రదర్శన చేసిన బాలికలకు జ్ఞాపికలు అందజేసిన న్యాయమూర్తులు, అసోసియేషన్ ప్రతినిధులు

ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేస్వామి 16వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే శ్రీ మహాగణపతి పూజ, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మహాయజ్ఞం, తోరణ విధులు వంటి కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఆంజనేయస్వామికి పలు రకాల పండ్లతో ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై పూజలు నిర్వహించారు.

నేడు పంచ కలశ శోభయాత్ర....

పట్టణంలోని శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవ తిరునాళ్ల సందర్భంగా పంచ కలశ శోభయాత్ర కార్యక్రమం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి పట్టణంలోని శ్రీ వాసవీ అమ్మవారి దేవస్థానం ఈ శోభయాత్ర ప్రారంభమై పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకుని మహిళా భక్తులు కలిశాలతో మహాకుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు. అలాగే 28వ తేదీన స్వామివారి కల్యాణంతోపాటు రథోత్సవం నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా కోటిలింగ మహా దైవక్షేత్ర పీఠాధిపతి, కారతధర్మ దేవ బిరుదాంకితులు శ్రీ శివస్వామి హాజరు కానున్నారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



ప్రత్యేక పండ్ల అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి

వర్సిటీ జట్టుకు ముగ్గురు విద్యార్థినులు ఎంపిక

నరసరావుపేట రూరల్: కేసానుపల్లిలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ జట్టుకు ఎంపికైనట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మనోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ధనిరెడ్డి రాణి, బీరం చిన్నమ్మాయి, ఉన్నగిరి అఖిలలు వర్సిటీ జట్టుకు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు చెన్నైలోని బిఎస్ అబ్దుల్ రెహమాన్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌లో ముగ్గురు విద్యార్థినులు వర్సిటి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. వర్సిటీ జట్టుకు ఎంపికైన విద్యార్థినులను కళాశాల కార్యదర్శి ఎంఆర్ శేషగిరిరావు, అధ్యాపకులు అభినందించారు.

నిత్యాన్నదానానికి విరాళం

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి అమెరికాలో నివసిస్తున్న పట్టణవాసి కరణం రాజా రూ.75వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యాలయంలో విరాళం చెక్‌ను సోమవారం ఈఓ వేమూరి గోపికి అందించారు. ఆలయంలో అమలుచేస్తున్న నిత్యాన్నదాన పథకంపై దాత కరణం రాజా సంతృప్తి వ్యక్తంచేశారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

వినుకొండ టౌన్: రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. రక్తదానం ద్వారా మరొక జీవితాన్ని కాపాడిన వారిగా సంతృప్తి పొందగలమని ఆయన పేర్కొన్నారు.